క్లుప్తంగా

సచివాలయం తనిఖీ

హనుమంతునిపాడు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ జీవీ కృష్ణారావు అన్నారు. గురువారం కూటాగుండ్ల సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అంకమ్మతల్లి ఆలయానికి రూ. 25,016 విరాళం

కందుకూరు అర్బన్: పట్టణ గ్రామ దేవత శ్రీ అంకమ్మతల్లి దేవాలయం పునః నిర్మాణానికి పాడపాటి వెంకటరావు ధర్మపత్ని అంజమ్మ, కుమారుడు రాఘవరావు ధర్మపత్ని యామిని రూ. 25,016 ను కమిటీ సభ్యులు ఆవుల మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పిలుపుతో అమ్మవారి దేవాలయ పునః నిర్మాణానికి సహాయ సహకారం అందిస్తున్న భక్తులు, దాతలు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

పొగాకు కనిష్ట ధర రూ.165

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం కనిష్ట ధర కేజీ రూ.165గా నమోదైంది. జమ్ములపాలెం, తుమాడు గ్రామాల రైతులు 887 బేళ్లను వేలానికి తీసుకురాగా 829 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 58 బేళ్ల తిరస్కరించారు. గరిష్ట ధర రూ.200 కాగా, కనిష్ట ధర రూ.165 పలకగా, సరాసరి రూ.187.30 ధర పలికింది. వేలంలో మొత్తం 15 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పశువులు రోడ్లపై తిరిగితే చర్యలు

కందుకూరు అర్బన్: పట్టణంలో రోడ్లపై పశువులు వదలకుండా సంబంధిత యజమానులకు నోటీసులు ఇవ్వాలని కమిషనర్ ఎస్. మనోహర్ ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం కార్యదర్శులు, ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మనోహర్ మాట్లాడుతూ ముఖ్యంగా తడి, పొడి చెత్త వేరుచేయడంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి



తహసీల్దార్ జ్వాలా నరసింహాన్ని సన్మానిస్తున్న నాయకులు

పామూరు: మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చప్పిడి సుబ్బయ్య.. తహసీల్దార్ జ్వాలా నరసింహంను కోరారు. గురువారం పలువురు నాయకులతో కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలకు, స్టేడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడా ప్రాంగణం, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ మొదలైన వాటిపై తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి నిబంధనల మేరకు త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ యేసురత్నం, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్ బాషా, యూత్ మండల అధ్యక్షుడు కందుల శ్రీను, సర్పంచ్ గోవర్ధన రాధాక్రిష్ణమూర్తి, నీరుకట్టు నాయబ్‌రసూల్, పోలినేని శ్రీను, నాయబ్‌రసూల్, చెనికల శ్రీను పలువురు నాయకులున్నారు.

తాగునీరు, ఘాట్‌రోడ్‌పై సీఎంకు వినతి

మర్రిపూడి: పృధులగిరి లక్ష్మీనృంహస్వామి ఘాట్ రోడ్ నిర్మాణానికి అవసరమైన రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ కోఆర్డినేటర్, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మార్కాపురంలో ఈబీసీ నేస్తం సభకు హాజరైన సీఎంను కలిసి సమస్యలు విన్నవించారు. పొదిలి నుంచి మర్రిపూడి మండలానికి పైపులైన్ నిర్మాణానికి రూ.28.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపీపీ తెలిపారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

● వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జనరంజకంగా పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి గడపకు ఆర్థిక తోడ్పాటు అందుతోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మల్లవరప్పాడు, శివపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే అధికారుల సమక్షంలో అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిచారు. గతంలో పింఛను కోసం పడిగాపులు కాసి ఇబ్బందులు పడేవాళ్లమని, ప్రస్తుతం ఇంటి తలుపు తట్టి నగదు ఇస్తున్నారని వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకృష్ణ, కొమ్ము సురేంద్ర, మొలకలపల్లి సీతారామయ్య, పాటిబండ్ల కమలాకర్, చల్లా కోటేశ్వరరావు, ఇలవలపాటి వెంకటేశ్వర్లు, వడ్డెవోలు పద్మావతి, చేతల భాస్కరరావు, వడ్డెవోలు వెంకటేశ్వర్లు, చేతల వెంకట్రావు, కోటయ్య దద్దాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి.

● అక్టోబర్‌లో వెలిగొండ జలాల ప్రకటనతో హర్షం

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మార్కాపురం సభలో వెలిగొండ ప్రాజెక్టు జలాలు అక్టోబర్‌లో ఇవ్వనున్నట్లు చెప్పడం కనిగిరి ప్రజల్లో సంతోషాన్ని నింపిందని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఈ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్ధన్, మాణిక్యరావు మాట్లాడారు. వెలిగొండ జలాలతో నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు కనీసం అడుగులు పడలేదని విమర్శించారు. వైఎస్సార్ హయాంలో 20 కి.మీ సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తే, చంద్రబాబు కేవలం 5 కి.మీ కూడా చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 11 కిలోమీటర్ల పూర్తి చేశారని వివరించారు. వైస్ చైర్మన్‌లు పులి శాంతి, మాణిక్యరావు, టౌన్, మండల కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ తిరుతిపరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రహీం, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, సర్పంచ్‌లు బ్రహ్మారెడ్డి, రవి, కౌన్సిలర్లు దేవరాజ్, రామనబోయిన శ్రీను, దాసరి మురళి, ఖాజా మొహిద్దీన్, మీరావలి, పెన్నా ఏడుకొండలు, తిరుపతయ్య, జిలాని, డబ్బుకొట్టు రవీ, సిగా కృష్ణారావు, మాలీ యాదవ్, పండ్ల ఖాదర్, మన్సూర్, బాలకృష్ణా, రాజు, సుబ్బారెడ్డి, రాజేష్, జి. బాలకృష్ణ, కత్తి రవి పాల్గొన్నారు.

మట్టి పరీక్షల వారోత్సవాలు



గుడ్లూరు : భూసార పరీక్షలపై శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, సిబ్బంది



మట్టి నమూనాలను సేకరిస్తున్న మండల వ్యవసాయ అధికారులు



నందనవనంలో మట్టినమూనా సేకరణపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ నిర్మలకుమారి



మర్లపాడులో మట్టి నమూనా సేకరించే విధానాన్ని వివరిస్తున్న ఏడీఏ రమేష్, ఏఓ స్వర్ణలత

వలేటివారిపాలెం: మట్టి పరీక్షలు వారోత్సవాలు సందర్భంగా మండలలోని పోకూరు రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ సాగు పద్ధతులు పాటించడం ఎంతో మేలని తెలియజేశారు. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజనల్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సి.హెచ్ విల్ దుర్గా పాల్గొన్నారు.

గుడ్లూరు (కందుకూరు): ప్రతి రైతు తన పొలంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏడీఏ శేషగిరి అన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ వ్యవసాయాధికారి గీతాప్రకాశ్, మండల వ్యవసాయాధికారి బి. రవికుమార్ పాల్గొన్నారు.

మర్రిపూడి: భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని దర్శి ఏడీఏ పి.నిర్మలకుమారి పేర్కొన్నారు. మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతులతో ఆమె మాట్లాడారు. పైర్లు సాగుచేసే ముందు మట్టినమూన సేకరించి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. నేల సారాన్ని బట్టి ఎరువులు, పురుగు మందులు వాడాలని సూచించారు. ఆమె వెంట ఏడీఏ ఎం.ప్రభాకర్‌రావు, ఏఓ వెంకటేష్ ఉన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): పొలంలో మట్టి నమూనా సేకరణలో తగిన నిబంధనలు పాటించాలని ఏడీఏ నిర్మలకుమారి సూచించారు. జరుగుమల్లి మండలం నందనవనం గ్రామ పంచాయతీలోని ఆర్బీకే వద్ద గురువారం మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొలం గట్ల వద్ద, చెట్టు నీడలో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో, గుంటల్లో మట్టి నమూనాలు సేకరించకూడదని స్పష్టం చేశారు. ఏఓ యుగంధర్‌రెడ్డి, వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టంగుటూరు: మట్టి నమూనాలు సేకరించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తమ లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఏడీఏ రమేష్ సూచించారు. మర్లపాడు రైతు భరోసా కేంద్రంలో మట్టి పరీక్షలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని ప్రయోగపూర్వకంగా చూపించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

ప్రతి నోటా జగనన్న మాటే



ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు

పీసీపల్లి: మండలంలోని ఏ ఇంటికి వెళ్లి జగనన్నే మాటే వినిపిస్తోందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎస్సీ కాలనీలో కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీటీసీ స్వప్నకుమారి, నేరేడుపల్లిలో మోహన్‌రెడ్డి, పులిరవి, గుంటుపల్లిలో డబ్బుగొట్టు మహేష్ నాగ్, పెదయిర్లపాడులో ఓంకారంరెడ్డి లఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ ఉద్యమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆనందంగా ఉన్నారన్నారు. అనంతరం జగనన్న పాలనపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజల ఇళ్లకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. భాస్కర్‌బాబు, బసవయ్య, సుబ్బారావు, మోహన్, కృష్ణ, నర్సారెడ్డి, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

పామూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30 వరకు తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకులు వై.సిద్దయ్య అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సయ్యద్ హనీఫ్, కొమ్మలపాటి మాల్యాద్రి, నాగేశ్వరరావు, మస్తాన్, వెంకటేశ్వర్లు, అల్లాబక్షు, వై.వీరనారాయణ, మీరావలి పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

పీసీపల్లి: ఉపాధి హామీలో అధికారుల బాధ్యతాయుతంగా పనిచేయాలని ఏపీఓ రాంబాబు తెలిపారు. గురువారం వెంగళాయపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉదయం 6 గంటలకే పనుల్లోకి రావాలన్నారు. ఎఫ్ఏ కరణం మహాలక్ష్మయ్య తదితరులున్నారు.

నేడు అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

కందుకూరు రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి. విజయశేఖర్ తెలిపారు. పంచాయతీ అధికారులు గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేసి అలంకరించి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇంటూరి సుశీల ఆధ్వర్యంలో నివాళులర్పించనున్నట్లు తెలిపారు.

వాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ

కనిగిరి రూరల్: మోదీ ప్రజా వ్యతిరేక పాలనపై నేటి నుంచి ప్రజా చైతన్య యాత్ర సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శులు వై. రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్ తెలిపారు. గురువారం స్థానిక దర్శి చెంచయ్య భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి, వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని విమర్శించారు.

పురస్కారానికి డీఎస్పీ ఎంపిక



డీఎస్పీ కండే శ్రీనివాసులు

కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులకు ప్రకటించే ఉగాది పురస్కారానికి డీఎస్పీ కండే శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ ఉగాది పురస్కారాలకు ఎంపికైన పోలీస్ అధికారుల జాబితాను గురువారం విడుదల చేశారు. ఉత్తమ దర్యాప్తు అధికారి విభాగంలో కందుకూరు డీఎస్పీ ఎంపికయ్యారు. ప్రస్తుతం కందుకూరు డీఎస్పీగా ఉన్న కండే శ్రీనివాసులు 2018లో గుంటూరు టౌన్‌లో డీఎస్పీగా పనిచేశారు. ఆ సమయంలో లాలాపేటలో ఓ మైనర్ బాలికపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా శ్రీనివాసులు నిందితులను అరెస్టు చేసి శిక్ష పడేలా చేశారు. కాగా 2013లో ఉత్తమ పోలీస్ అధికారిగా సేవా పురస్కారం అందుకున్న ఆయన, 2021లో కందుకూరు డీఎస్పీగా ఉన్న సమయంలోనే మరో ఉత్తమ సేవా పురస్కారానికి అందుకున్నారు. ఈ ఏడాదికి గాను ఆగస్టు నెలలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి



సమస్యలపై పర్యటిస్తున్న కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, ఫిర్యాదుల పట్ల సచివాలయ సిబ్బంది తక్షణ స్పందించాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. గురువారం పట్టణంలోని మంగలిమాన్యం, కాశిరెడ్డి కాలనీ, చింతలపాలెం, ఎస్సీ పాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులపై ఆయా విభాగాల వారు చర్చించుకుని తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక కౌన్సిలర్లు దేవరాజ్, నక్కా రామకృష్ణ పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏఈ కోటేశ్వరరావు, టీపీఓ వివేకానందకుమార్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం



హనుమంతునిపాడు: నారాయిపల్లి పథకాల గురించి వివరిస్తున్న నేతలు



కందుకూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కనిగిరి: బల్లిపల్లిలో ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, స్థానిక నాయకులు



కనిగిరి: పట్టణంలో స్టిక్కర్లు అతికిస్తున్న చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి



మాలపాడులో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కంకణంపాడులో కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి, నాయకులు

వెలిగండ్ల: సుస్థిరపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. మండలంలోని కంకణంపాడులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వపాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంక్షేమ, అభివృద్ధిపై కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రతి ఇంటికి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై. నాగూర్ యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ విమలమ్మ, ఎంపీటీసీ రొండా రమణమ్మ, ఎంపీటీసీ గురవయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు యెలికె నారాయణ, దాదా సోమయ్య, రాయుడు, హుస్సేన్, నన్నసాని కాశయ్య, దాదా నారాయణ, బొరిగర్ల రాము, నన్నసాని రమేష్, ఏరువ శేఖర్, డీలర్ చల్లా మాలకొండయ్య, మితికుల్ల భాస్కర్, డేవిడ్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

పొన్నలూరు: రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ సంక్షేమ సారిధిగా నిలిచారని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మాలపాడు సచివాలయ పరిధిలో గురువారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించి గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. గ్రామాల్లోని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, సిరిగిరి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ లెక్కల కృష్ణారెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని వల్లాయపాలెం, కాకర్ల సచివాలయాల పరిధిలోని మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కాకర్లలో సచివాలయ కన్వీనర్ మొల్లల వెంగల్‌రెడ్డి, వల్లాయపాలెంలో కన్వీనర్ కిన్నెర బాబూరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల గురించి వివరించి, ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు.

కనిగిరి రూరల్: మండలంలోని బల్లిపంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశంలో పాల్గొని మాట్లాడారు. కె. మోహన్‌రావు, రైతు అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, పాలక సిద్దారెడ్డి, బాల మాలకొండారెడ్డి, ఎంపీటీసీ వెంకటస్వామి, సర్పంచ్ రవి, అంబటి వీర నాగిరెడ్డి, శీలం మహేంద్రారెడ్డి కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో..

మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జాతీయ వాసవీ సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు 17వ వార్డులో గురువారం పర్యటించారు. కౌన్సిలర్ దేవకి రాజేష్, వైస్ చైర్మన్‌లు పులి శాంతిగోవర్ధన్, మాణిక్యరావు, కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రసూల్ ఉన్నారు. 8వ వార్డులో కౌన్సిలర్ షఫీ జాస్మిన్, 10వ వార్డులో కౌన్సిలర్ దాసరి పద్మ, కన్వీనర్లు సయ్యద్ నాయబ్ రసూల్, దాసరి మురళీ, ఖాదర్‌ఖాన్, గంద్రాశ్రీను, రమాదేవి, నారాయణ పాల్గొన్నారు. 19వ వార్డులో ఖాజా మొహిద్దీన్, ప్యారీ జాన్, ఖాజా, మన్సూర్ పర్యటించారు. 2,7,4,5,14, 20వ వార్డుల్లో టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, రామన బోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవకి సత్యావతి, దేవరాజ్ పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సారథ్యంలో నిర్వహించారు. గురువారం వాసవి నగర్‌లో కందకండ్ల వెంకటేశ్వర్లు, 12వ వార్డు సచివాలయం పిడికిటి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మురారిశెట్టి శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేకూరతుందని మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గ హ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్యలన్నారు. గురువారం ఉమ్మనపల్లి, వెంకట్రాయినిపల్లి, నారాయిపల్లిలో జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల గ హ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, సాని కొమ్ము మధుసుదన్‌రెడ్డి, గాండ్ల పర్తి ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, డి.పిచ్చిరెడ్డి, కొండెపోగు రాబర్టు పాల్గొన్నారు.